**జరీ చీర ఎంత పాతదైనా, యెన్ని చిరుగులున్నా విలువైనదే! దివాణం గోడలమధ్య యెన్ని హృదయాలు నలిగిపోతున్నా, బయటికి ఠీవిగా వున్నట్లే!**

సూర్యుడు మామూలుగానే పొడిచాడు. వూర్లోకి రాగానే పెద్ద రాజుగార్ని పలకరించకుండా వూర్లోకి వెళ్ళడానికి మనసొప్పక పాతకాలపు భవంతిని కిరణాలతో స్పృశించి సన్నటి బాటల గుండా నడిచి, పెద్దా, పేదా తేడాలు తనకు లేవన్నట్లుగా గుడిసెలమీద కూడా తన మిసిమి దనాన్ని పంచాడు.

విశాలమైన వాకిలి ఆ వాకిలి దాటితే సుమారు వందమంది సులాగ్గా కూర్చుని కబుర్లాడుకోడానికి వీలుగా రెండు పెద చావిడీ వరండాలు. ఆ వరండా దగ్గరవున్న రెండు స్తంభాలూ ధ్వజ స్తంభాల్లా దృఢంగా బలంగా శిల్ప చాతుర్యంతో ''మేం ఈనాటివాళ్ళం కాము'' అన్నట్టుగా అక్కడ నివసించేవాళ్ళలాగే దర్పాన్ని చూపెడుతున్నట్టుగా వున్నాయి.

ముందు వాకిలిలో ఎడమవైపు ఒక మూలకి రెండు ఈకు చెట్లున్నాయి. వాటి ప్రక్కన పెద్ద గడ్డి దిబ్బ. ఆ గడ్డి దిబ్బ మీద హాయిగా నిద్ర తీసిన పందెం పుంజు సుఖమైన నిద్రకు గుర్తుగా పలవరించినట్లుగా 'కొ కొ కొకొ' నాలుగు సార్లని కాలు దులపరించి క్రిందకు గెంతింది.

క్రింద గిన్నీ కోళ్ళున్నాయి. పుంజును చూసి అవన్నీ భయపడి గబుక్కున నాలుగూ నాలుగువేపులకు వెళ్ళిపోయి నిలుచుని భయంగా కోడి రాజును చూస్తున్నాయి.

వాతావరణం నిశ్శబ్దంగా వుంది. మరే రోజైనా ఆ సమయంలో పెద్దరాజుగారు వరండామీద బ్రిటిషువాళ్ళు ఆయనకుబహుమతిగా ఇచ్చిన 'పులికుర్చీ' మీద కూర్చుని సామంత జనంతో గడిపేవారు.

ఊర్లో, విజయనగరంలో తొలి రోజు ఏం జరిగిందో వేగుబాబులవల్ల తెలుసుకొని కొన్నిట్ని విచారించి తదుపరి కర్తవ్యం తనకు అవసరమైతే రాజకీయమేదైనా వుంటే బయల్దేరేవారు. లేకపోతే వాళ్ళనే ఇక్కడకు రప్పించేవారు.

ఇవాళ చావిడీ దగ్గరకు సామంతులు రావడం లేదు. పెద్దరాజుగారూ బైటికి రాలేదు.

ఆ విశాలమైన వరండా దాటితే విశాలమైన లోగిలి. ఎప్పుడో పెద్దరాజుగారి ముత్తాతగారి కాలంలో కట్టించిందవడం వలన అవి పాతకాలపు వాసన వేసినా, వాటిమీదున్న శిల్పాల చాతుర్యం, స్తంభాల దారుఢ్యం చూసినవాళ్ళకి రాజుల కుటుంబాలు ఒకప్పుడు ఎలా బ్రతికాయో ఇప్పుడెలాగ అవి బట్టలిప్పి బ్రతుకుతున్నాయో అర్థమౌతుంది.

ఆ నాలుగు స్తంభాల లోగిలి నిశ్శబ్దంగా వుంది. ఆ లోగిలికి నాలుగు దిక్కుల నాలుగు గదులున్నాయి. అందులో మొట్టమొదటి గది ముందు ద్వారబంధానికి పైన జింక కొమ్ములు తగిలించి వున్నాయి. దానిపైన పులి వుంది. ఆ పులి కడుపుమీద కాలువేసి వేట తుపాకీ నేలకాన్చి ఠీవిగా ఆరడుగుల అంగమైన నిలువెత్తు విగ్రహం మనిషిలా సాక్షాత్కరించినా, ఆ ఫొటోలో వున్నఠీవి. హుందా తెలియనివారికి వారెవరో మొగల్ చక్రవర్తుల్లో ఒకరనుకుంటారు. అంత రూపసి ఆయన. ఆయన పెద్దరాజుగారి తండ్రిగారు బంగార్రాజుగారు.

ఆయన మాలిన్యంలేని మేలిమి బంగారంలా బ్రతికారు. తుని రాజుగారు రాజా వత్సవాయి వీరవెంకట అచ్యుత రామ భూపతివారి దగ్గర దివాన్‌గా పని చేసిన రోజుల్లో రాజ్యాన్ని తమ అసమాన ప్రతిభా చాతుర్యంచేత నడిపించి రాజు కన్నా మిన్నగా పేరు ప్రఖ్యాతులు గడించిన మేధావి. ఆ రోజుల్లో చక్రవర్తిగారు కనిపించకపోయినా ప్రజలు బాధపడేవారు కారు. కానీ దివాన్ బంగార్రాజుగారు కనబడకపోతే ఎక్కడ పనులక్కడే సంభించిపోయేవి. ఆయనే వాళ్ళకు దేవుడు.

అంత దర్జాగా బ్రతికారు. ఆయన చనిపోయేనాటికి ఆస్తి ఎంతవుందో ఆయనకే తెలీదట.... ఆయన ఆసి వివరాలు- అంటే పొలాలు, పంటలు చూడ్డానికి ముగ్గురు సెక్రటరీలు వుండేవారట! ఆయన భూములు ఆయనకే లెక్కకు తేలనంతగా యానాం వరకూ వుండేవట.

ఆయన ముగ్గురు సెక్రటరీల్లో ఒకాయన మాత్రం ఆయనకు దగ్గర బంధువు. ఆయన ఆఖరి రోజుల్లో మేలైన పల్లపు భూములన్నీ ముచ్చటగా ఆయన పేరున వ్రాయించేసుకున్నాట్ట ఆ గడుగ్గాయి. ఆ విషయం దివాన్‌గారు పోయింతర్వాత తెల్సుకున్నారు. అప్పటికే చేతులు కాలిపోయాయి. ఎవరూ ఏం చెయ్యలేకపోయారు.

లౌక్యం తెలిసిన రాజు బాగుపడతాడు. అది తెలీనివాడు చాలామంది రాజుల్లాగే రాళ్ళపాలౌతాడు.


అలా పోగాపోగా ఆఖరికి పెదరాజుగారి కాలంనాటికి మిగిలింది ఒక దివాణం. దాని విస్తీర్ణం అంచనాకట్టి చెప్పాల్సిందే తప్ప లెక్కలకు తెలీదు. ఆ వూర్లో ప్రజలు ఏ దారి వెంట నడిచినా దివాణం తాలూకు మొండి గోడలు పలకరిస్తుంటాయి.

ఆ గది తలుపులు ఎంత చక్కగా వున్నాయి. తునిరాజుగారి కోటలోని నేర్పరితనమంతా ఇక్కడ కన్పిస్తుంది. ఎందుకంటే అక్కడి కోటలోని పనివాళ్ళచేతే ఇక్కడ ఈ పనంతా చేయించార్ట దివాన్జీగారు. అది దాటితే గది గదంటే మామూలుగా మనగది కాదు. మామూలు గదులకు నాలుగురెట్లు పెద్ద. గదిలోకెళ్ళగానే పాతకాలపు వాసనవేసినా సంప్రదాయ సంస్కారం వున్నట్లుగా ఇప్పటికీ స్వచ్ఛమైన గంధపువాసన వేస్తుంది ఆ గదిలో! దాని క్కారణం బంగార్రాజుగారి కళా కుశలత్వమే.

దేశ దేశాలనుంచి అప్పట్లో తెప్పించిన గంధపు బొమ్మలు ఆ గదినిండా అద్దాల బీరువాలనుండి మనకు దర్శనమిస్తాయి. చాలామంది మనుష్యులకు మంచి మంచి అలవాట్లుంటాయి. అలాగే బంగార్రాజు

# దివాణం - లోగుట్టు

## డాట్ల నారాయణ మూర్తిరాజు




గారికూడా అలవాటుండేవి అది గంధపు సామాను సేకరించడం.

రాజుగారి విశాలమైన పట్టె మంచానికి ఎడం ప్రక్కన ఒక అమ్మాయి బొమ్ముంది. అది ఈజిప్ట్ శిల్పి చెక్కాడట. ఆ బొమ్మలో విశేషం ఏమిటంటే అది మంచిగంధపు చెక్కతో చెక్కబడినా ఆ శిల్పి చేతిలో ఏముందో కాని ఆ బొమ్మ కళ్ళల్లో సజీవత్వం దానికి ప్రాణం. మనం ఎట్నుంచి చూసినా ఆ కళ్ళు మన వైపే చూసున్నట్టుంటాయి. ఆ బొమ్మ సంపాదించడానికి బంగార్రాజుగారు గొప్ప కష్టపడ్డారుట. దానికోసం ఆయన తన ప్రతిష్ఠను వెచ్చించి. మహారాజుగారి రికమెండేషన్ మీద ఆయన గదిలో ఉంచుకున్నార్ట.

పెద్దరాజుగారు అప్పుడప్పుడు తమ తండ్రిగారి అలవాటు గురించి చెప్పినప్పుడల్లా ఆ విషయం విడవకుండా చెబుతుంటారు.

రాజు అన్న పదంలో రసికత ఉంది. అంచేత ఇది బంగార్రాజుగారి రసికతకు గురు. కాబట్టి ఆయన చెప్తుంటారు అని కొంతమందటారు.

ఆ రోజుల్లో తుని రాజుగారికీ, విజయనగరం రాజుగారికీ సంబంధాలు బాగుండేవి. కాని కొన్నాళ్ళకు బ్రిటిష్‌వాళ్ళు అప్పుడే మనదేశంలోకి వచ్చి పెట్టిన పితలాటకంవలన అవి బెడిసి కొట్టాయి. కప్పం కట్టడం విషయంలో తగువు ముదిరింది. వీళ్ళ పరగణాకీ, వాళ్ళ పరగణాకీ మధ్యలోవున్న వంద గ్రామాల వసూళ్ళ విషయంలో వచ్చిన తగువు రాజ్యాలమధ్య యుద్ధందాకా వెళ్ళింది.

పౌరుషానికీ, పెత్తందారీతనానికీ, రక్తంలో నిప్పులు పుట్టించడానికూడా పేరుపడ్డ విజయనగరం గజపతిరాజులు యుద్ధానికి సై అన్నారు.

కానీ తుని రాజుగారు ధీశాలి. యుద్ధం వల్ల రక్తపాతం, రాజ్యనాశనం అని గ్రహించి ఇది ఎలాగైనా ఆపాలనే పట్టుదలతో, ఆ పనిని తుని రాజుగారు బంగార్రాజుగారికి అప్పగించారుట.

బంగార్రాజుగారు యౌవనంలో ఇంకా అందంగా వుండేవారు. ఆకారానికి తగ్గ అందం. ఆజానుబాహువు. చక్రవర్తిని చూడకుండా ఈయన్ని ఎవరైనా చూస్తే ఈయనే చక్రవర్తి అనుకునేవారట జనం. ఆయన దివాన్జీగా కాకుండా మామూలు మనిషిగా విజయనగరం ప్రాంతానికొచ్చారుట. ఆయన చింతలవలస దగ్గరికి వచ్చేసరికి చీకటిపడిందట. వూళ్ళోకి వెళ్ళాలంటే నాలుగు మైళ్ళు కటిక చీకటి. ఏం చేయాలో తోచక గుర్రమ్మీంచి దిగి నడుస్తున్నార్ట. అదే సమయంలో

అట్నుంచి ఓ మినీకారు వస్తోంది. ఆ కార్లో లోన లైట్లు వేసి వుండటం వలన స్టీరింగుదగ్గర కూర్చున్న వ్యక్తిని చూసి ఆశ్చర్యపోయారు.

ఆ చీకటో ఆవిడ మెరుపులా కనిపించింది. చేమకూర వర్ణించిన సుభద్రలా కన్పించిందావిడ ఆయన కళ్ళకు. కాశీ ఆవుల పాలలోని తెలుపుదనం. పండిన తమలపాకులోని లేత ఎరుపు కల్పినట్టుగా వుందావిడ. ముక్కుకు వున్న ఒక్క ముత్యమూ చాలు. ఆవిడ అంతకంటే ప్రకాశిస్తోందనడానికి.

ఆయన్ని కూడా ఆవిడ అదే సమయంలో చూశారు.

ఆవిడ కూడా ఆయన్ని ఒకే ఒక చూపుతో చూశారు.

ఆయన అడక్కుండానే కారులో లిఫ్ట్ ఇచ్చారు. అనుకోకుండానే ఇరువురిలో ఆకర్షణ ఏర్పడింది.

ఆ ఆకర్షణ ప్రేమగా మారి వివాహం వరకూ వెళ్ళేదేమోకాని బంగార్రాజుగారు వచ్చిన కార్యం మరచిపోలేరు. అందుకు ఆవిణ్ణి ఉపయోగించుకున్నారు.

ఆ పనైపోయిం తర్వాత, పరిస్థితులు చక్కపడ్డాక ఆమె గుర్తుగా ఆవిడిచ్చిన బొమ్మ ఇప్పుడు పెద్ద గదిలోఉన్న మంచి గంధపు సుందరాంగి.

తర్వాత ఆ చిన్న రాణి పెళ్ళి జైపూరు మహారాజుల కుటుంబంతో స్థిరపడింది. ఆ పెళ్ళికి బంగార్రాజుగారుకూడా వెళ్ళారు. కాని అప్పట్లో తునిరాజుగారు దివాన్జీ ఎలా అంత త్వరగా ఆ పని సాధించుకొచ్చారోనని ఆశ్చర్యం వెలిబుచ్చార్ట ఒకటి రెండుసార్లు. బంగార్రాజుగారు చిన్న నవ్వు నవ్వేసి ఊరుకున్నార్ట కానీ చెప్పలేదట.

బావాజీ డైరీ ఒకసారిచూశాక పెద్దరాజుగారికి ఈ విషయం తెల్సిందట. ఈ విషయం ఆయన రాజనీతిజ్ఞతకు, రసికతకు గుర్తుగాచెప్పుంటారు కానీ, అసలు విషయం పూర్తిగా పెద్దరాజుగారికూడా తెలీదు.

ఆ మంచంమీద పూతచుట్టలా పరిచి ఉంది తెల్లటి దుప్పటి, దిళ్ళు వెన్నముద్దల్లా వున్నాయి. ఆ మంచమ్మీద పెద్దరాజుగారు కూర్చుని వున్నారు.

ఆయన ఆ సమయంలో భార్యాబిడ్డల్ని విడిచిపెటే తరుణంలో మరొక్కసారి తల దించుకొని ఆలోచిస్తున్న బుద్ధుడిలాగా వున్నారు.

బంగార్రాజుగారికి ఇద్దరు కొడుకులు. ఒకరే కుమార్తె. ఆయన పోయే సమయానికి పెద్దరాజుగారు దగ్గరే వున్నారు. తమ్ముణ్ణీ, చెల్లెల్నీ ఈయన చేతిలో పెట్టి "బాబూ నాకాలం తీరిపోయింది. నీకు తెలుసు మనం ఎలా బ్రతికామో. నలుగురికీ వీలైతే మేలు చెయ్యడానికి ప్రయత్నించు. లేకపోతే మానీ. కానీ పరువు ముఖ్యం— దాన్ని కాపాడు. ప్రతిష్ఠను చూసుకో. ఏది పోయినా ఫర్వాలేదుకానీ "ఫలానావాళ్ళు" అని వేలెత్తి చూపించుకోకుండా బ్రతుకు"అని చెప్పి పోయారు.

అలాగే చేశారు పెద్దరాజుగారు. చెల్లెలు కమలాకుమారికి మంచి రాజా సంబంధమే చేశారు. తమ్ముడి విషయంలో మాత్రమే ఆయనేమీ చెయ్యలేకపోయారు. తమ్ముడు మొట్టమొగట వేటలో సగం కాలం గడిపేశారు. మిగతా సగం రసికతలో గడిపేశారు. ఆ సమయంలోనేఅన్నగా యీయన నచ్చచెప్పి చూశారు. ఓ ఇంటి వాడవయి హాయిగా పేరు నిలబెట్టమని. ఆయన వినలేదు. చెప్పినంతకాలం చెప్పి అన్నగారు చెప్పడానికి విసుగెత్తి వూరుకొన్నాక తమ్ముడుగారు అకస్మాత్తుగా సన్యాసిగా మారిపోయి దేశాంతరాలు పట్టేశారు.

దివాణం విడిచి ఆయన దశాబ్దం కావొస్తోంది. కానీ ఆయన జాడలేదు. కొంతమంది విదేశ వనితల్తో ఫారిన్ వెళ్ళిపోయారంటారు. ఆయనకొచ్చిన వాటాలో అప్పు లెక్కువై పోయి అవి తీర్చలేక చచ్చిపోయాడంటారు. వున్నారు కానీ ఆయనకు ఇహలోక వ్యామోహం చచ్చి హిమాలయాల్లో ఎవరో ఋషి దగ్గర కాలక్షేపం చేస్తున్నాడని చాలామంది నమ్ముతారు. నమ్ముతారు అనడం కంటె రాజుల కుటుంబాల్లో ఏం జరిగినా మూడో కంటి వాడికూడా తెలీకుండా జరుగుతుంది. కాబట్టి హిమాలయాల్లో వుంటున్నట్టు పెద్దరాజుగారే పుకారు పుట్టించారని కొంతమంది అంటారు. కానీ నిజం ఎవరికీ తెలీదు.

పెద్దరాజుగారికి ఒకే ఒక కొడుకు. తమ్ముడు దివాణం విడిచి పెట్టేటప్పుడు ఒకసారి బాధపడ్డారు. మళ్ళీ ఇవాళే బాధపడుతున్నారు. ఆయన చాలా విషయాలకు బాధపడరు. బాధపడాల్సిన అవసరంకూడా లేదు. ఎందుకంటే చాలా విషయాలు పలుకుబడితో నయమైపోతాయి. లేకపోతే డబ్బుతో పటాపంచలైపోతాయి.

తండ్రిగారైన బంగార్రాజుగారుపోయిం దగ్గర్నుంచీ ఆయన చాలా ఉదాత్తంగా బ్రతుక్కుంటూవస్తున్నారు. తండ్రిగారిలో వున్న గడుసనం, చలాకీ ఈయనలో లేకపోవచ్చు. కానీ ఈయన మట్టుకు ఈయన ఆస్తేమీ సంపాదించపోయినా మంచివాడుగా పేరు సంపాదించారు.

ఎఫ్. ఏ. వరకూ చదివాక చదువుకు స్వస్తి చెప్పారు. ఉన్నఊర్లో జమి చూసుకున్నారు. అప్పటికే జమీల ప్రాముఖ్యం తగ్గిపోయింది. ఎక్కువ శాతం రాజులు అలవాట్లకు బానిసలై, ఆస్తులు, అంతస్తులు అమ్ముకొని వీధులు పట్టడంచూసి ఈయన అలవాట్లకు స్వస్తి చెప్పి సంపాదించడం చేతకాకపోయినా వున్నది వున్నటుగానే వుంచడానికి తన తెలివితేటల్ని ఉపయోగించారు.

పలుకుబడీ, డబ్బూ రెండింటికీ రెండూ రావాలంటే ఆయనలాంటి వాళ్ళకు పెటుబడిలేని వ్యాపారం రాజకీయాలు పట్టమని సలహా యిచ్చారు చినతండ్రి కొడుకులు. ఆయనకు రాజకీయాలంటె యెందుకో అసహ్యం. అందుకే ఆ బురదలోకి దిగలేదు. కానీ ఆయన సంగతి తెల్సినవాళ్ళు ఆయన్ని వుపయోగించుకొని పదవులు చేపట్టారు. ఎందుకంటే రైతుజనాల్లో ఆయనకు విపరీతమైన పలుకుబడి వుంది.

పెద్దరాజుగారు అలా చాలాసేపు విచారంగా మంచంమీద కూర్చున్నాక తర్వాత దానిమీంచిలేచి ప్రక్కనేవున్న కుర్చీమీద కూర్చున్నారు.

ఆయనకు ఆ సమయంలో తాతముత్తాతల వంశచరిత్ర, తరతరాలనుంచీ వాళ్ళు కాపాడుకొస్తున్న సంప్రదాయం, ఇప్పుడు ఈ సమయంలో తను దానికి తిలోదకాలు యిస్తున్నందుకు వులిక్కిపడ్డారు. జరిగింది యిప్పటి వాతావరణంలో సహజమైపోయినా మచ్చలేని ఒక కుల చరిత్రకు మచ్చతెస్తుందేమో. తెస్తుంది.... అంచేత ఈ సమస్యను ఎలా పరిష్కరించాలో ఆయనకు అర్థం కాలేదు.

"నలుగురి నోళ్ళలో నానకముందే జాగ్రత్తగా ఈ విషయాన్ని పరిష్కరించాలి" అని అనుకున్నారాయన. అలా అనుకుని బైట తలుపుదగ్గర వరకూ వచ్చి ఒకసారి లోగిలిలోనికి చూశారు.

ఎవరూ లేరు.

"కన్నయ్యా" అని పిల్చారు. అంత వరకూ ఎక్కడున్నాడో తరతరాల బానిసత్వానికి అలవాటుపడ్డ నీగ్రోలాగా వచ్చి వినయంగా, భయంగా నిలబడ్డాడు.

"ఆయ్.... పిలిచారా?"

"అమ్మగారిని ఒకసారిరమ్మని చెప్పు".

మామూలు వాళ్ళని మట్టితోను, అందమైన వాళ్ళను పసుపుతోనూ చేస్తాడేమో బ్రహ్మ. ఆవిడ వయసులో బంగారు తీగలా వుండే వారనడానికి ఆస్కారం లేకపోలేదు. దానిక్కారణం ఏభై ఏళ్ళు దాటినా ఆవిడ ముప్పై ఏళ్ళ స్త్రీలా వుండ

డమే ఆవిడ ఎక్కువ ఆభరణాలు ధరించ లేదు. ముక్కుకి ముత్యం కనబడుతోంది. కాళ్ళ మువ్వల శబ్దం తప్ప మరే ఆభరణాలు కనిపించక పోవడానికి కారణం బంగారం, ఆవిడ ఒంటి రంగు ఒకటిగా వుండటమే కావొచ్చు.

ఎప్పుడో అత్యవసరంలో తప్ప మరెప్పుడూ ఆమె ఆయన గదికి రారు. రావలసిన అవసరం లేదు. అన్నీ పనిమనుషులే చూస్తారు.

కాని ఈ గడపతొక్కిన ఇన్నేళ్ళకు తొలిసారిగా ఆ సమస్యను విడగొట్టడానికి ఆవిడకూడా ఏం చెయ్యాలో తోచలేదు. అందుకు సంప్రదించుదా మనుకుంటుండగానే ఆయనే కబురుపెట్టారు.

“పిలిచారా” తలుపు రెక్క ప్రక్కగా నిలబడి అడిగారు ఆవిడ. భర్త ఎదురుగా మాట్లాడలేని అధైర్యం కాదది. తరతరాల్నించి వస్తున్న ఘోషా సంప్రదాయం.

“గదిలో ఎవరూ లేరు, ఫర్వా లేదు. మీరు లోనికిరండి” అని పిల్చారు ఆయన. ఆమె సున్నితంగా నడుచుకుంటూ వెళ్ళి మంచం ప్రక్కనవున్న గంధపు బొమ్మదగ్గర ప్రాణం పోసుకున్న గంధపు బొమ్మలా నిల్చున్నారు.

“మీరేం నిర్ణయించారు” అని అడిగారాయన.

“నేనేం చెయ్యగలను....” అని అన్నారావిడ.

“ఈ విషయం యెవరికైనా తెల్సిందా....” అని అడిగారాయన.

“తెల్సి వుండొచ్చు. తెల్సినా మన యెదురుగా అంటారా. మీకు తెలుసుకదా” అని అన్నారావిడ.

“కావొచ్చు” చాలాసేపు మాటాడలేదాయన. ఆ సమయంలో ఆమె ఆయన్ని పరిశీలనగా చూశారు. ఆయన గురించి ఆమెకు పూర్తిగా తెలీదు. కొన్ని సమయాల్లోనే తెలుసు. కానీ ఈ సమయంలో ఆయన్ని చూసి ఆశ్చర్యపోయారావిడ.

ఎందుకంటే విచారంలో కూడా ఆయన ఏమాత్రం చెక్కుచెదరకుండా అలాగే వున్నారు.

“అది వుందా?” అని అడిగారు పెద్ద రాజుగారు.

“పిల్ల రాలేదు. తల్లి తెల్లవారుఝామునే వచ్చి పనిచేసి వెళ్ళిపోయింది.”

“ఏమైనా అన్నదా?”

“లేదు.”

“అసలు అది నిజమేనా? బాబు అలాటి వాడంటారా?” ఆమె ముఖంవేపు చూసు అన్నారాయన.

అంతవరకూ ఆయన ముఖాన్ని చూస్తున్న ఆమె చటుక్కున ముఖం దింపేసుకుని నేలవేపు చూస్తూ.

“ఏ ఆడపిల్లైనా ఈ విషయంలో అబద్ధం ఆడుతుందని నేననుకోను.”

“అలాగ కాదు...” ఇంకేదో అనబోయి వూరుకున్నారు పెద్దరాజుగారు. మళ్ళీ ఆయనే అన్నారు.

“వాళ్ళిద్దర్నీ పిలిపించి అడిగితే. ఎదురుగా అన్నీ తెలుస్తాయి మరి.. కబురుపెడతాను.. మీరేమంటారు?”

“ఎప్పుడైనాకాదన్నానా. అదేమంచిది”

“కబురుపెడతాను. ఆ విషయం చెప్పడానికే మిమ్మల్ని పిలిపించాను. దాని

---

**గాథావళి:**

# పొగడ్తల పూలమాల

కృత్యాదిలో షష్ఠ్యంతాలలో కృతిభర్తలను తెగ బారెడు పొగడ్డం ‘సంప్రదాయజ్ఞుల’కు తెలిసిందే. కృతి భర్తృత్వం వహించకపోయినా, కొందరు సుప్రసిద్ధులు అయాచిత ప్రశస్తి నందడం వారి వ్యక్తిత్వ విశేషం. ‘కుప్పుస్వామి శతకము’ అని జాగర్లమూడి కుప్పుస్వామి చౌదరి గురించి ‘కవిరాజు’ త్రిపురనేని శతకమే చెప్పాడు. ఎవరికీ తలవంచని వీర సాంప్రదాయిక ‘కవి సమ్రాట్’ కూడా, ప్రేమతో మల్లంపల్లికి తన ‘ఆంధ్ర ప్రశస్తి’ని అంకితమిస్తూ అద్భుతమైన పద్యాలు రాశాడు. మిత్రోపహారంగా ‘మహాకవి’ శ్రీశ్రీ కొంపెల్ల గురించి వాపోయాడు. ‘అభ్యుదయ కవి చక్రవర్తి’ దాశరధి మాట చెప్పేదేముంది- బూర్గుల రామకృష్ణరావు మొదలు జలగం వెంగళరావు దాకా- ముఖ్యమంత్రులకు పద్యకైవారాలు చేసిన మనీషి.

రాయప్రోలు ఇంతటి పని చేస్తాడంటే నమ్మం. కాని చేశాడు.

కట్టమంచి రామలింగారెడ్డి ప్రశంస—

స్వచ్ఛంద బలవ దుజ్జ్వల వీర్యవంతమై
యెదుగు నాంగ్లేయ సాహిత్య పటిమ
రసిక సంవరణలాలస రీతి కరిగిపోయెడి
మధురాంధ్ర సాహిత్య [....] కాంతి
చందనద్రుమ సువాసన గుబాళింప
నలుకు [?] పోల్కి పెరలు దుర్దాంత రచన
నలుసులు రాకుండ ననల తేనియ గీసి
ద్రావి త్రావించు దార్శనికు నొడుపు
మేళనంబాయె నీయం దరాళ కుంత
లములు మన యాంధ్రివేణి బంధమును బోలి
త్రోవలరసెడి కవికుమారులకు నీవు
తోడుగావలె రామలింగావతంస!

గణాలు కుదిరాయో, ఛందస్సు అమరిందో, సమాసం కుదిరిందో, రాయప్రోలుకు అంతగా పట్టదు. మేనమామ అవ్వారి సుబ్రహ్మణ్యశాస్త్రి వెంట దేశాలు తిరిగి అవధాన విద్య ప్రదర్శిస్తూ ప్రదర్శిస్తూ, హఠాత్తుగా, “ఆశు కవితా సన్యాస మిప్పింపుమీ” అని ఆంధ్ర శారదను వేడుకున్న చాలానాళ్ళకు గూడా యీ “ఆశుధార”లోని నెరసులు ఆయన కవితా “సుధారసధార”కు పానకంలో పుడకలుగానే వుండిపోయాయి. “వేల్పుగిడ్డి” వంటి ప్రాసలకోసం ఇతరుల్లా ప్రయాసపడి శిరోభారం కలిగించకుండా, ధారాళంగా రామలింగారెడ్డి వ్యక్తిత్వంలోని విలక్షణమైన సుగుణాలనే పేర్కొన్నాడిందులో సుహృదయుడైన రాయప్రోలు. 1935 ఫిబ్రవరి 22 నాటి “జమీన్ రైతు” సంచికలో యీ పద్యం అచ్చుపడింది. “ఫ్రెంచి మద్యం” కాకుంటే మానె, హృద్యమా కాదా అనేది తజ్ఞులే చెప్పాలి.

— ‘రాంభాణం’



ఆడదాని ఆలోచనలో హృదయం, మగవారి ఆలోచనలో తెలివి కనిపిస్తాయి.

—బ్లెస్సింగన్

* * *

అవసరం తీరిపోయిన తర్వాత ఎంత మంచి పని చేసినా ప్రయోజనముండదు.

—రస్కిన్

* * *

మనల్ని ప్రశంసించే వారికన్నా మనల్ని ప్రేమించేవారే మిన్న.

—ఛాసింగ్

* * *

అవివేకులకు ఎక్కువమంది స్నేహితు లుంటారు. వివేకవంతునికి తక్కువమంది స్నేహితులుంటారు.

—షేక్ స్టన్

* * *

నాగరికత కదలికేగాని స్థితికాదు. ప్రయాణమే కాని హార్బరు కాదు.

—టాయన్ బీ

సేకరణ :

—యస్. బషీర్ అహ్మద్

* * *

మానవజాతి అంతా మూడు రకాలు. పని చేసేవారు, చేస్తున్నట్లు నటించేవారు, అదీ ఇదీ కూడా చెయ్యనివారు.

* * *

చేసిన పొరపాట్ల బూడిద నుండే విజయంతో పునర్జీవం చెందటం విజ్ఞుల లక్షణం.

—పాల్ డి. క్రూప్

* * *

ఏదైనా కార్యం నిర్వహించడానికి ఇచ్ఛ అనేది ముఖ్యం. కార్యోత్సాహం, పని సాధారణంగా ఇచ్ఛనే అనుసరిస్తాయి.

—పార్కర్

సేకరణ :

—సమ్మెట గోవర్ధన్

తల్లిని పిలిచి మరోసారి వివరాలు అడగండి."

"అలాగే"

ఆవిడ వెంటనే గది బైటకు వచ్చేశారు.

* * *

"చూడండన్నయ్యా.... మీరు ఇంత చిన్న విషయానికి అంత పెద్దగా బాధపడిపోతే ఆ విషయం నా కొదిలీయండి" జేబులోంచి రెడ్ విల్స్ తీసి నోట్లో పెట్టుకుని, వెలిగించి పొగవదుల్తూ అన్నాడు కేటు రాజు.

కేటురాజు పెద్దరాజుగారి పినతండ్రి కుమారుడు. అందరూ కేటురాజని పిలుస్తారు. తండ్రి సంపాదించిన ఆస్తిని కాలు మీద కాలువేసుకుని, కళ్ళు మూసుకుని అనుభవించినన్నాళ్ళు అనుభవించాడు.

ఆ తర్వాత ఒక రోజు మామూలుగానే స్కాచ్ విస్కీకోసం పర్స్‌లో డబ్బులేకపోతే చెక్కురాసి బేంకుకు పంపించారు మనిషిని. ఇట్నుంచి వెళ్ళిన మనిషి అట్నుంచి రిప్లయి కార్డులాగా వచ్చేశాడు.

అప్పటికి ఆయనకు తెల్సింది బేంక్ బేలన్స్ లేదని. ఏం చెయ్యాలో తోచలేదు. తండ్రి బ్రతికున్న రోజుల్లో అన్ని విధాలా చెప్పిచూశారు. కానీ ఆయన చదువుకోలేదు. దాని విలువ యిప్పుడు తెలిసింది.

తండ్రులు సంపాదించిందాన్ని చక్కగా ఖర్చుపెయ్యడం ఒక్కటే తెల్సు కాబట్టి, అదిపోతే యెలాగోనని గింజుకుని ఈ కుమారరాజాలు అన్నిటిని తెగ్గోసేసి అన్ని పన్లకీ సిద్ధపడిపోతారు.

అలాగే ఈయన కూడాను. చిన్నప్పట్నుంచీ చదువు రాకపోయినా, మందు లేకపోతే రాత్రి క్షణం వుండలేడు. అందుకోసం ఆలోచించి ఆలోచించి చివరకు నష్టంలేని వ్యాపారం చేపట్టాడు.

దానికి కేంద్రస్థానం హైదరాబాద్.

అక్కడ పనులవాలంటే మామూలుగా 'ప్రోపర్ ఛానల్'లో వెళ్తే కావుగదా. ఎలాంటి పనైనా ముందురోజు 'మజా'లో 'డిస్కస్' చేస్తే అవుతాయి. ఆ విషయం ఆ తంతు తెల్సిన పిమ్మట అక్కడ కొంత మందిని "మందూ భాయ్‌ల్ని" పట్టి తన తాలూకాలో ఎవరికి ఏ పని కావలసి వచ్చినా తనద్వారా చేసుకునే ఏర్పాట్లు చేసుకుని తద్వారా "కమీషన్ వ్యాపారం" మొదలెట్టాడు.

అది బాగానే వుంది కేటురాజుకి.

దేన్నైనా లెక్కచేస్తేనే చిక్కులు. పేటినీ కాదనుకుంటే ఏవీ అడ్డురావు. ఆ కిటుకు తెలిసిన కేటురాజు సిగ్గూ, లజ్జా అన్నీ వదిలేశాడు. ఇలాంటి పనుల్లో మంచీ, మర్యాదా వెతకడం అనవసరం.

అందుచేత సాధ్యమైనంత వరకూ తనకు చిక్కిన అమాయకుల దగ్గర ఎంత వస్తే అంత చిక్కించుకుంటాడు. డబ్బొస్తుందంటే అమ్మాయిల్ని తార్చడం అతనికి తప్పేమీ కాదు. పనులు చేస్తానని వాళ్ళ దగ్గర, వీళ్ళ దగ్గర డబ్బు తీసుకుని నెలా, రెండు నెలలూ కనబడకపోవడం అతని హాబీల్లో ఒకటి.

అందుచేతే అతని పేరు ఎవరికీ తెలీదు.

అందరికీ "కేటురాజం"టేనే తెలుస్తుంది.

"అదికాదోయ్, అలగాజనం అందరికీ ఈ విషయం తెలిస్తే అల్లరౌతుంది.... ఎవరికీ తెలీకుండా...." పెద్దరాజుగారు ఏదో చెప్పబోయారు.

"అదికాదు మావయ్యా.... వాళ్ళకు మీరు ఋణం ఏంటి....వెధవలు నోరెత్తే రంటే నాలుక చీల్చేస్తాం.... ఇలాంటివి మనకు మామూలే...." అన్నాడు భూపతి.

భూపతి పేటకి రౌడీ. ఎప్పుడూ వెనక బేచీ వుంటాయి. అతను సాధ్యమైనంతవరకూ వీధిలోనూ, లేకపోతే పట్నంలోనూ వుంటాడు.

అక్కడ ఇలాంటి వాళ్ళందరికీ ఇతనే గురుడు. జేబులో డబ్బుల్లేకపోయినా అక్కడవాళ్ల బ్రతికెయ్యగలరు. వీళ్ళందరూ మంచి వాణ్ణొకణ్ణి చూసి వాడివెంట బార్‌లకి, సినిమాలకి బ్రైవేరి బిలు వాడికిచ్చి వాడు నవ్వితే నవ్వి, తిడితే తిట్లు తిని వాడివెంట తిరుగుతారు.

"అదికాదోయ్. ఆ గుంటపాప ఎందరితో తిరిగిందో. మనవాడిమీద నిందెయ్యడం...." రాజబాబు ఏదో చెప్పబోయాడు.

పెదరాజుగారి పొలం విషయాలన్నీ రాజబాబే చూస్తుంటాడు.

"ఎంత నీతి లేనిదైనా వృత్తినే నింద వెయ్యదు. మనవాణ్ణి పట్టుకుని అడిగితేనే కానీ ఏదీ తెలీదు...." కేటురాజుకి కేసు దొరికితే ఒక పట్టున దాన్ని ముగించెయ్యడు. అటుతిప్పి, ఇటుతిప్పి మొదటికే తీసుకొస్తాడు.

"నిజమేనోయ్....రేపు విజయనగరం బెవ్వేరి వున్న పళంగా బాబుని లాక్కురా. వెళ్తావా" అని అడిగారు పెద్దరాజుగారు.

"అలాగే...." అన్నాడు కేటురాజు.

జేబులోంచి పచ్చకాగితం తీసిచ్చారు ఖర్చులకి. వద్దనలేదు కేటురాజు.

* * *

"వెయ్ ముక్క" అన్నాడు రాంభద్రం.

గది విశాలంగా వుంది. మేడమీద కావడం మూలాన గాలీ, వెల్తురూ బాగు

న్నాయి. ఆ గదిలో అటొకటి, ఇటొకటి సోఫాలున్నాయి ఒక ప్రక్కగా మంచం వుంది. మధ్యన గుండ్రటి బల్లవుంది.

ఆ బల్లమీద ఓ అరడజను ఖజురహో బీరుబాటిల్సున్నాయి. ఆ ప్రక్కన గాజు ప్లేట్లో చికెన్ ఫ్రై ముక్కలున్నాయి. అర డజను గ్లాసులు, అరడజను మనుషులు వున్నారక్కడ.

ఎదురెదురుగా గోడలకి రెండు కేలండర్లున్నాయి. ఒక కేలండర్లో ఒక అమ్మాయి ఎంచక్కగా నవ్వుతూ నిలబడ్డాది. రెండో కేలండర్లో ఇంకో అమ్మాయి నవ్వకుండా "అదో" ఫోజులో నిలబడ్డాది. కానీ విశేషమేమిటంటే ఇద్దరి వంటిమీద గుడ్డకు కరువొచ్చింది.

"అలా ఆ పిట్టగోడ పడేస్తుస్తారేమర్రా.. ఇలా రండి.. ఏవోయ్ అచ్యుతం వాళ్ళని పిలు.." సాంబడు కేకేశాడు.

"వుంశవోయ్...."

"నువ్వు లీలామహల్లో కూడా ఇలాటి సీనుచూడవు. రండి..గప్‌చిప్‌గా రండి.."

సంతోష్, రాంబాబు అరిచినట్లుగా పిల్చారు.

అచ్యుతం. సాంబడు లేచి వెళ్ళారు.

పిట్ట గోడదగ్గర వంగొనిచూస్తే క్రింద ఇంటిపాప కూచుని గిన్నెలు తోముతోంది. పైనుంచి చూస్తున్న వీళ్ళకి వాళ్ళ ఆనందం వాళ్ళకి దక్కుతుంది.

"తీరిగ్గా చూసోక్కవచ్చు.... రండి...." అన్నాడు రాంభద్రం.

"మన వాడీ మధ్య ప్రడింకుబోతు. ముక్కలకోరు అయిపోయాడు." ఆ మాట అన్నది కృష్ణబాబు. అతను ఇంతసేపు సోఫామీద కూర్చుని సిగరెట్లు కాలుస్తున్నాడు. పొగ పీల్చి రింగు రింగులుగా వదుల్తూ చాలాసేపు కిటికీలోంచి పెద్ద చెరువును చూసూ కూచున్నాడు.

"రా కృష్ణా హేవిట్" మిగతా వాళ్ళందరూ వచ్చి కూర్చున్నారు.

"ఇప్పుడు మనకి ఏ పిరీడు...." అన్నాడు అచ్యుతం.

అర్థంకాలేదు రాంబాబుకి. తెలియని భాషలో అడిగినట్లుగా చూశాడు.

"కాలేజీలోనా...." సంతోష్ అడిగాడు.

"ఊరుకోరా పకోడీ .... లేకపోతే సుభద్రయింట్లోనా...."తను వేసిన జోకుకి తనే ఫకాల్మని నవ్వేసుకున్నాడు సాంబడు.

ఎవ్వరూ నవ్వలేదు.

"ఇప్పుడు మనకీ అలెగ్జాండరో....లేక పోతే శృంగారరాముడో .... దేవదాసో...."

"శృంగార రాముడే " శృంగార రాముడనే ఆయన ఇంగ్లీషు లెక్చరర్. అరవై ఏళ్ళవాడైనా ఇప్పటికూడా షోగ్గా టిప్‌టాప్‌గా పెళ్ళికొడుకులా తయారై క్లాసుకి వస్తారు. అందుకని.

"అదో బోర్ లెద్దూ.. హాయిగా హిందీ వాళ్ళలో చేరిపోతే బావుణ్ణు. అందులో బెంగాలీ గుంటలున్నారూ.. ఎంత బావుంటారో తెల్సా.. అందులో కాదంబరీ అనే అమ్మాయుందిరా.. ఎలా వుంటుందో తెల్సా.. తారాజువ్వ.. ఆ జడ.. ఆ నడుం ఆ కళ్ళు.." "కవిత్వం ఆపరా విక్రమార్క" కేకేశాడు సాంబడు.

విక్రమార్కుడు అనబడే సంతోష్ ఆపేశాడు. పూర్వం వాళ్ళింటి ప్రక్క ఓ సంస్కృతం మాష్టారుండేవారు. అప్పుడంటింది ఆ వాసన.

"నేనుండలేను నాయనోయ్. తియ్యి కార్క. వెయ్యిముక్క" అన్నాడు రాంభద్రం తెగ బాధపడిపోతూ.

అందరూ మాట లాపేశారు.

మొదటి రౌండ్ కానిచ్చారు.

"ఏవోయ్ బాబు, ఏవలా వున్నావివేళ" అడిగాడు అచ్యుతం కృషబాబుని.

"అవును ఒరేయ్ కృష్ణ మీ ముత్యాలేవంటుంది" అడిగాడు సంతోష్ ఉరఫ్ విక్రమార్కుడు.

"ముత్యాలంటే "డార్లింగ్ ఆఫ్ మిలియన్స్"—అదే మనూరి మందారం, బాలచందర్ సంధ్య" అన్నాడు కవి విక్రమార్కుడు.

ఈ మాటలేవీ రుచించలేదు కృష్ణబాబుకి. చిరాగ్గా అనిపించింది. గడగడా గ్లాసులోది త్రాగేసి, మళ్ళా పోసుకొని మళ్ళా త్రాగేసి మళ్ళీ పోసుకున్నాడు.

ఇంతవరకూ తమ వ్యవహారం ఎలా నడిపించుకొచ్చాడు. అలాంటిది బెడిసి కొట్టుందంటే భయంగా వుంది. తనెన్ని వెధవ తిరుగుళ్ళు తిరిగినా బావాజీకి తెలియనివ్వకుండా చేసుకొచ్చాడు కానీ— ఇప్పుడు -

ఆ ముష్టిముండ ముత్యాలు ఎంత పన్జేసింది.

కృషబాబు "డార్లింగ్ ఆఫ్ మిలియన్స్".



మనూరి మందారం, బాలచందర్ సంధ్య'' ముత్యాలు గురించి ఆలోచిస్తున్నాడు.

మిగతా రాజబాబులు ఆలోచించడానికి టైము లేక కొత్త సీసాల్ని విప్పుతున్నారు.

*     *     *

సరిగ్గా ఆ సమయంలో వచ్చాడు కేటు రాజు. వచ్చిన కేటురాజుని ఎవరూ లెక్క చెయ్యలేదు. రాగానే "ఏవోయ్ కృష్ణా...." అని పలకరించి "మంచి సమయంలో వచ్చినట్టున్నానే" అని ఓ గ్లాసు తీసుకొని కూర్చుని కలిసిపోయారు.

ఆయనొచ్చినందుకు ఎవరూ ఏమి అనుకోలేదు. ఎందుకంటే ఆయనొచ్చి నప్పుడల్లా కృష్ణబాబు గదికి వస్తుంటాడు. వచ్చిన మందు పని ఐపోయాక వెళ్ళి పోతాడు. అంచేత వీళ్ళందరికీ ఆయనదగ్గర చనువెక్కువ

"మామయ్య లక్కీ ఫెలో.... సమయానికి వచ్చేస్తారు. అవసరానికి కన బడరు" అన్నాడు రాంభద్రం.

"అంచేతే ఆయనకో నోబెల్ నేముంది" అందుకున్నాడు అచ్యుతం. "కేటనా, డూపి కేటనా" రిమార్కు చేశాడు విక్రమార్కుడు.

వాటికి ఏవనాలో తోచలేదు కేటు రాజుకు.

"అల్లుళ్ళు మీకు దొరికిపోయాను" అన్నాడు నసుగుతూ.

"ఈ మధ్య నీ టూర్ విశేషాలు చెప్పు అన్నయ్యా" అని అడిగాడు సాంబడు.

"ఏంవీ లేవ్రా. ఈసారి కేసు దగ్గర కిట్టకపోగా తిరిగి ఇట్నించి లాగేసింది" అన్నాడాయన. జీడిపప్పు ప్లేటును ముందుకు తీసుకున్నాడు. రెండు ఫ్రై ముక్కల్ని లాక్కుని తింటూ.

"అదికాదు కానీ రాంబాబూ ఈ సారి మాత్రం కేసు కాదుగానీ మంచి కేసుని చూశాను" అన్నాడాయన.

రాంబాబుకి ఇలాంటివంటే గొప్ప హుషారు.

"చెప్పండి చెప్పండి" అన్నాడు

"అన్నీ అబద్ధాలే" అన్నాడు సంతోష్.

"విన్రా- విని చెప్పు...." అని "ఆ చివర అది కొంచెం అందుకో."ఉతబీరు యెంతకని ఆ చివర రమ్ము తీసుకొని వేసుకుని ఐసు ముక్కల్లో కలుపుకుని మొదలెట్టాడు.

"మెహందీ గుంట బాగుందిరా ....ఆట ఆడిందీ....అబ్బ....బ్బ....బ్బ .... ఏంవాడింది .... మనవాళ్ళలో అలాటి అంగం వుంటుందంటావా....ఎవడు నేర్పాడోగానీ దానికాఆట. ఆ ఒళ్ళువుంది చూడు మైనపు ముద్ద. ఎముకలు లేవుగావాల అలాగ వంగిందిలే. ఆ అనుభవం నేను చెప్పలేను గానీ! ఒరే అబ్బాయిలూ ఆట అయిపోయాక దాన్ని నేను బుక్ చేసుకున్నా్రా."

"నిజంవా కొయ్ కోతలు...." అందుకున్నాడు సంతోష్ వురఫ్ విక్రమార్కుడు.

"నిజ్రవా...."

"అయితే అవి మావ డబ్బులు కావేమో. మావ దేనికైనా డబ్బులివ్వడు కదా" అందరూ హోరున నవ్వేరు.

కేటురాజు ముఖం అప్పడంలా అయిపోయింది.

"పోనీ చెప్పనీయండిరా" కృష్ణబాబు అన్నాడు.

"ఏం చెబుతాన్లే. ఎడ్వాన్స్ ఇచ్చాను. తీరా చూస్తే మద్దిన ఓ సేఠ్ వచ్చీసేడు. దాన్ని లాక్కుపోయాడు. ఆ సేఠ్ కానిచ్చాక నువ్వంది. దానమ్మ ఆ సేఠే రాత్రంతా వుండిపోయాడు.

## రచయితలకు, రచయిత్రులకు మనవి

ఆంధ్రజ్యోతి సచిత్ర వారపత్రికకు రచనలు పంపేవారు ఈ క్రింది సూచనలను గమనించి మాతో సహకరిస్తారని ఆశిస్తున్నాము.

1. ప్రతి రచనతోనూ తగు పోస్టేజి జతపరచిన తమ చిరునామాగల కవర్లను పంపాలి. కార్డులను పంపవద్దు.
2. రచనలు అందిన రెండు నెలలలోపుగా అంగీకారం పొందని రచనలు తిప్పి పంపబడతాయి. తిరుగు పోస్టేజి జతపరచని రచనల విషయంలో ఎట్టి ఉత్తర ప్రత్యుత్తరాలూ నడపడం సాధ్యంకాదు.
3. మా కార్యాలయానికి స్వయంగా వచ్చి రచనలు అందజేసేవారు కూడా, స్వంత చిరునామాకల పోస్టేజి అతికించిన, కవరను జతపరచాలి.
4. కార్టూన్లు, చిత్రాలు, కవితలు చేరిన వారం, పదిరోజుల లోపున పరిశీలన జరుగుతుంది.
5. కథల పరిశీలన మాకు చేరిన రెండునెలల లోపున జరుగుతుంది.
6. నవలల పరిశీలన మాకు చేరిన మూడునెలల లోపున జరుగుతుంది.
7. కథలు, నవలలనూ ప్రచురణకు అంగీకరించిన పక్షంలో వాటిని ఎడిట్ చేసుకొనుటకుకానీ, తగ్గించుకొనుటకుకానీ పేరు మార్చుటకుకానీ ఎడిటర్‌కు పూర్తి హక్కు వుంటుంది.
8. రచన ప్రచురింపబడిన రెండు నెలల లోపున పారితోషికం పంపడానికి వీలవుతుంది.
9. రచనలు ప్రచురించిన కాంప్లిమెంటరీ కాపీలు విధిగా పంపబడతాయి.
10. పోస్టులో 'మిస్' అయిన కాపీల గురించి రచయితలు పోస్టల్ వారితో కంప్లెయింట్ చేసి మాకుకూడా తెలియబరిస్తే, రవాణాలోని లోపాలను సవరించడానికి ప్రయత్నిస్తాము.
11. ప్రతి రచనతోనూ యీ రచన స్వంతమనీ, మరే యితర రచనకూ అనుకరణ, అనువాదం కాదనీ, యితర పత్రికలకు పంపలేదనీ స్పష్టంగా హామీ వ్రాసి, సంతకం చేయాలి.
12. ప్రచురించని రచనలు, స్టాంపులు జత చేయబడనిచో వాటి విషయమై సంపాదకవర్గానికి యెటువంటి బాధ్యత లేదని గుర్తించకోరుతున్నాము.
13. కలం పేరు ఉపయోగించేవారు తమ రచనలపై అసలు పేరు, చిరునామా వ్రాయాలి.
14. ఏ కారణం చేతనయినా రచయితలు మాకు పంపిన రచనలను అంగీకరించబడిన తర్వాత కానీ, ముందుకానీ యితర పత్రికలకు పంపించవలసివస్తే ఆ విషయం మాకు స్పషంగా, ముందుగా వ్రాయాలని కోరుతున్నాము.
15. కుల మత వర్గాలను, వ్యక్తులను, మైనారిటీ వర్గాలను న్యూనతపరిచే, కించపరిచే ప్రస్తావనలు ఒకవేళ వుంటే వాటిని తొలగించి 'ఎడిట్' చేసుకునే హక్కు మాకు వుంటుంది.
16. స్థలాభావం వలన రచనలు సాధ్యమైనంత క్లుప్తంగా, నిడివి తక్కువగా వుంటే, త్వరగా పరిశీలించి ప్రచురించడానికి వీలుంటుంది.

—ఎడిటర్.

"మావకి ద్వారబంధం దక్కడు...." అన్నాడు రాంబాబు.

"ఇంకా తగిలీలేదు" అందుకున్నాడు సాంబడు.

"డబ్బైనా ఇచ్చిందా."

"ఇచ్చుంగదు...." అందరూ పెద్దగా నవ్వుతుంటే ఆ మధ్యన కేటురాజు దిగులుగా కూర్చుండిపోయాడు. అది కనపడనీకుండా వచ్చిన పని మర్చిపోయి.

ఆఖరుకి ఎవరి పన్లమీద వాళ్ళు వెళ్ళిపోయాక అడిగాడు కృషబాబుని. కృష్ణబాబుకి తెల్సు. మావ ఆ పనిమీదే వచ్చాడని.

కృష్ణబాబు జరిగిందంతా చెప్పాక కేటురాజు "బావాజీ రాత్రికి నన్ను వచ్చిమన్నారు" అని చెప్పాడు. కేటురాజు వచ్చి సేముందు.

"మావ.... బావాజీ అసలే మంచోరు కారు. దీన్ని నడిపే బాధ్యత నీదే. ఎలాగ సర్దుతావో" అన్నాడు.

కృషబాబు ఎవర్నీ లెక్కచెయ్యడు. లెక్క చెయ్యాల్సిన అవసరం కూడాలేదు. ఎవరి చేతికీ ఎప్పుడూ చిక్కడు. బహు జాగత్తైన మనిషి. చిక్కక చిక్కక చిక్కాడు. అంచేత కేటురాజు అతన్ని వూరికే వదలదల్చుకోలేదు.

"చేతిలో చిలర ఖర్చుకు డబ్బు లేదోయ్" అన్నాడు.

కృష్ణబాబు మాట్లాడకుండా డబ్బు తీసిచ్చి "మావబుద్ది, మాయబుద్ధి" అన్నాడు జోగ్గా. కేటురాజు వెధవ నవ్వు నవ్వేసి వెట్లు దిగాడు.

*　　*　　*

రాజులందరూ లోగిల్లో కూచున్నారు. పెద్దరాజుగారింకా రాలేదు. కేటురాజు తాత బాబుతో నిన్నరాత్రి విజయనగరం సానీధి అనుభవం గురించి చెబుతున్నాడు.

కృషబాబు ధైర్యంగా కూర్చున్నా, బావాజీ దగ్గర భయంవుంది కాబట్టి గట్టిగా మాట్లాడలేకపోతున్నాడు.

"ఇది యింతవరకూ రాకపోనండి బావగారూ. ముత్యాలుకి ఓ బావున్నాడు. ఆడు దాన్ని పెళ్ళి చేసుకుంటాట్ట. ఆడు వైజాగ్ లోనో యెక్కడో పన్జేసున్నాట్ట. ఆకసత రౌడీవెధవ. ఈ విషయం అది ఆడితో చెబితే ఆడు నిన్నరాత్రి తాగేసీ రచ్చబండ దగ్గర కృష్ణబాబుని ఒకటే తిట్లు. అందరికీ తెల్సింది. ఆడు కృష్ణబాబు అంతు చూస్తానన్నాట్ట."

రామరాజుగారు సుబ్బరాజుతో చెవిలో చెప్పినట్టుగా చెప్పారు. ఇంతట్లో భగీరథ వర్మొచ్చారు. ఆయన పెద్ద రాజకీయ నాయకుడని ఆయనే అనుకుంటారు. ఆస్తిపాస్తులు బాగావున్న మనిషి. కానీ ఎమ్. ఎల్. ఏ. గా ఆరుసార్లు పోటీ చేసినా ఆరుసారూ అవతలవాళ్ళే గెలిచారు.

అంచేత ఆయన రాజులమధ్య ఐక్యత కావాలని ఘోషిస్తూంటారు. "ఆ( అస లాయన వచ్చారు. ఇప్పుడుకదా కథకి రక్తి" అందుకున్నారు బైరాగి బావాజీ.

"ఏం బావాజీ బావున్నారా!" ఆయనొక్కర్నే పలకరించారు. భగీరథ వర్మగారు కూర్చున్నారు.

పెద్దరాజుగారు రావడంతోనే అందర్నీ పలకరించారు.

వాతావరణం నిశ్శబ్దంగా వుంది.

"ఏవోయ్ సుబ్బడూ వాడికి కబురు పెట్టావా...." అని అడిగారు సుబ్బరాజుని పెద్దరాజుగారు.

"ఆయ్.... గడియకో.... క్షణానికో దిగుతారు" ఆమాట అన్నాడో లేదో "దండాలయ్యగోరు" సీతమ్మ గొంతు వినబడ్డాది.

రాజులు మాట్లాడ్డం ఆపేశారు.

"కవురెట్టార...." వినయంగా నిలబడింది దండం పెడుతూ సీతమ్మ. పెద్దరాజుగారు సీతమ్మవేపు చూశారు. కానీ మిగతా రాజులు సీతమ్మవేపు చూడ్డంలేదు. దాని వెనుక లేతాకులా నిలబడ్డ ముత్యాల్ని చూడ్డంలో మునిగిపోయారు. ఆ వెనక బెల్‌బాటం పేంటులో గీతల షర్టు టక్ చేసుకుని నిలబడ్డాడు.

"వాడే పట్నంలో పన్చేసున్నముత్యాలు బావ'ని చెవిలో వూదారు బైరాగి బావాజీకి సుబ్బరాజు.

ముత్యాలు బాగుంటుంది. అది బాగోడానికి ఓ కథ వుంది. ముత్యాలు తెల్లగా వుంటుంది. ముత్యాలు నడిస్తే ఘొగలి నాగు నడిచినట్లుంటుంది. ముత్యాలు తెల్లటి పరచిన్ను చూస్తే పూత రేకుల్లోని తెలుపు గుర్తు వసుంది. ముత్యాలు నవ్వు చూస్తే ఆ నవ్వుని ప్రతీవాడూ కావాలనుకుంటాడు.


ఎవరైనా మొట్టమొదటిసారి ముత్యాల్ని చూసే "వనవాసం చేస్తున్న శకుంతలలా, ఎవరీ రాచకన్య" అని భ్రమపడే అవకాశం వుంది.

మురిపీలో తియ్యదనంలా ముత్యాలు అందం ఇలాంటిదని చెప్పలేం. అందానికి పేరుపొందిన పూసపాటి రాజుల అమ్మాయిలకన్నా, కాకరపూడి రాజుల అమ్మాయిలకన్నా. వత్సవాయి రాజుల సుకుమారిలకన్నా. పైన దాట్లవారి బొట్టెలకన్నా అందంగా వుంటుంది.

అలాటి అందంవున్న ముత్యాలు ఛేత ఎండలా నిలబడ్డాది.

"మేం కొన్ని ప్రశ్నలు అడుగుతాం.. దానికి సమాధానం ముత్యాలు చెబుతుంది. నువ్వు కానీ ....మీవోడు కానీ మధ్యలో కలుగ చేసుకోకూడదు. తెల్సిందా. అవవసరంగా నిన్నరాత్రి మీవోడు రచ్చబండ దగ్గర ఏదో వాగేట్ట" పెద్దరాజుగారు ఈ కార్యం అంతా భగీరథవర్మకు అప్పజెప్పారు. ఆయన అడుగుతుండగా మధ్యలో—

భూపతి ముత్యాలు బావవేపు చూసి "మంచీ మప్పితం లేకండా ఇష్టవొచ్చి



చాటంత మబ్బు　　— ఫొటో : కె. బాబ్జీ, విజయవాడ

నట్టుగా వాగేవంటే కీళ్ళిరిచేసి బాహుదాలో వడేస్తాం జాగ్రత్త" అన్నాడు.

"భూపతీ నువ్వేం కలుగచేసుకోక" రామరాజు మందలించారు.

"ఇదేనండి రాజుల్లో ఐక్యత లేకపోవడానికి కారణం" అని. అని భగీరథవర్మ ముత్యాలువేపు చూస్తూ "అమ్మ గుంట— ఎంతందంగా వుంది" అని మనసులో అనుకుని బైటకి "చూడమ్మాయ్ చూడు. జరిగింది జరిగినట్టుగా చెప్పు" అన్నారు.

కట్టుకున్న చింకిచీర పైటని తీసి తల నిండా కప్పుకుని రాజులందరి వేపు చూసి. ఆ చివర కూర్చున్న కృష్ణబాబు వేపు ఒకసారి చూసి జరిగింది చెప్పింది.

అది చెప్పిన తర్వాత ఆ పిల్ల పట్నంబావ రాజుల్నందర్నీ తిట్టాడు. కుర్రకారు రాజులందరూ వేడెక్కిపోయారు. పెద్ద రాజులు పట్నం బావని. కుర్రరాజుల్ని శాంతపరిచారు.

"నువ్వేం చెబుతావని" కృష్ణబాబుని అడిగారు.

కృషబాబు చెప్పాడు. కృష్ణబాబు చెప్పున్నప్పుడు మాత్రం అతడి వేపు ముత్యాలు అంతంత కళ్ళుచేసుకు చూసింది.

ఆయన తనకు ఎన్నెన్ని కబుర్లు చెప్పాడు.

"పల్లెల్లో కులాలుగానీ. పట్నంలో కులాల్లేవన్నాడు. మా రాజుల అమ్మాయిల్లో కూడా ఇలాటి అందం లేదన్నాడు. వాళ్ళు నీ గోటికూడా సాటిరారు. నిజం. మా బావాజీ నేనెలా చెబితే అలా. నిన్ను పెళ్ళి చేసుకుంటాను ..." అన్నాడు. ఆ మాటలొక్కసారి ముత్యాలుకి జ్ఞాపకంవచ్చాయి.

ఒక్కసారి నటరాజు సినిమాహాలు వెనక గోడలు. పకీరురాజు తోటమధ్య కళ్ళెం. పొట్టిరాజు సేరీలో మామిడితోపులు అన్నీ ఆ అమ్మాయికి గుర్తుకొచ్చాయి.

"రాజులెంత దగుల్బాజీలు" అని అనుకుందామ్మాయి. ఆ అమ్మాయికి ఒక్కసారి కోపం వచ్చేసింది. ఆ సమయంలో ఆ అమ్మాయి పేటలో అమ్మాయిలా ఇష్టవొచ్చినట్టుగా అరవగలదు. ఆవిడలో వున్న రక్తం హుందాగా వుండమన్నదేమో ఆమె కిక్కురుమనలేదు.

కానీ ఆమె ఎంత బాధపడిందో ఆ సమయంలో ఆ అమ్మాయి కళ్ళను చూసినవాళ్ళకు తెలుస్తుంది. ఆమె కళ్ళంట కారే కన్నీటి బొట్లను రాజులెవరూ చూడలేదు. లోన తలుపు చాటున నిలబడి అంతా వింటున్న పెద్దమ్మగారొక్కరే ఆ కన్నీటి చుక్కల్ని చూశారు.

* * *

"అదే మాత్రం.... ఆడికో వెయ్యి పారేస్తే ఐపోద్ది" అన్నాడు కేటురాజు ఆ మధ్యాహ్నం.

ఆ సమయంలో భగీరథవర్మ. పెద్దరాజుగారికి మరీ ఆప్తులైన రామరాజు, రాజబాబు వీళ్ళే అక్కడ వున్నారు.

"ముందు వాణ్ణి ఇక్కణ్ణించి తగిలేద్దాం. అప్పుడే ఇది సద్దుమణుగుద్ది. రాజుల పరువు నిలుస్తుంది" అన్నారు రామరాజు.

"మరి ఆ గుంట" భగీంధవర్మ సందేహం వెలిబుచ్చారు.

"ఆ పని అత్తయ్యగారికి అప్పజెబితే ఐపోతుంది" అన్నాడు రాజబాబు.

"వాడి సలహా గొప్పది" అనుకున్నారు అందరు.

"పట్నం బావ విషయం కేటురాజు చూసుకుంటే బాగుంటుంది" రామరాజు అన్నారు.

"నిజంవే"నని పెద్దరాజు పది పచ్చనోట్లు తీసి. కేటురాజు చేతిలో పెట్టి "రేపుదయం వాడు ఈ చుట్టుపక్కల కనిపించకూడదు" అన్నారు.

"ఏ విషయమూ కబురంపించండి" భగీరథవర్మగారు లేచారు.

* * *

"అగ్గి సాచ్చికగా. మా బావు సాచ్చికంగా. మా అమ్మ సీతమ్మ సాచ్చికంగా నే సెప్పిందంతా నిజంవేనండమ్మగోరు.."

గదిలో పందిరి మంచమ్మీద పెద్దమ్మగారు కూర్చున్నారు. క్రింద నేలమీదికి చూపులు దించుకుని. కళ్ళను పైట చెంగుతో వత్తుకుంటూ, జరిగిందంతా వివరంగా విశదంగా చెప్పి ఆఖరిమాటగా పైమాట అన్నాది ముత్యాలు.

"వయసులో వున్నావు కాబట్టి నిన్నేమీ అన్లేను. అలాగని బాబుని ఏవన్లేను. కానీ నీకు జరిగిన అన్యాయం గురించికాదు.... ఈ కుటుంబం గురించి ఆలోచించు. ఒక ఆడదానిగా నీమీద నాకు సానుభూతి వుంది. కాని మా కులం చూడు.... నిన్ను కోడలుగా చేసుకోవడం అందరికీ ఇష్టంవే.... వప్పుకోనిది ఒక్కటే.... కట్టుబాటు....ఆ కట్టుబాటు మమ్మల్ని వెలేస్తుంది. అది మాత్రం మీ పెద్దయ్యగారు కానీ. నేను కానీ ఎవరూ సహించలేరు— దానికన్నా మాకు చావే గతి" అని అన్నారావిడ.

"అంతమాట ఎందుకమ్మా. మీరు గొప్పోళ్ళు" అని మాత్రం అనగలిగింది ముత్యాలు.

"మా పరువును కాపాడు" ఆవిడ పందిరిమంచం దిగింది. ఆవిడ దిగడం చూసిన ముత్యాలు కూర్చున్నది వెంటనే లేచిపోయింది. పెద్దమ్మగారు వెంటనే ముత్యాలు చేతులు పట్టుకుని అన్నారు.

వూహించుకున్న కలలన్నీ వుత్తికలలే అని తెల్సుకున్న ముత్యాలు ఆ సమయంలో మాత్రం ఏం నిశ్చయించుకుందో తెలీదు. కానీ ఆమె మారు మాట్లాడలేదు.

కానీ పెద్దమ్మగారు ఆ వేళంతా ముత్యాల్ని తనతోనే వుంచారు. ఆ అమ్మాయి వద్దంటున్నా కలిసి భోంచేశారు.

"మంచి సంబంధం చూసి పెళ్ళి చేయిస్తాను. మా అమ్మాయే వుందనుకో. దానికా మాత్రం చెయ్యనూ. నీకు వూహ తెల్సిందగ్గర్నించీ మా లోగిల్లో పెరిగిందానివి. అంచేత నీకే కష్టవొచ్చినా నాతో చెప్పు" అన్చెప్పారు.

పెద్దమ్మగారు తన మాటల్లో ఏం అమృతం పోశారో కాని. ఆ మాటలకు ఉబ్బితబ్బిబ్బయిపోయింది ముత్యాలు. పెద్దమ్మగారి ఆప్యాయతకు పొంగిపోయింది.

"వస్తానండమ్మగోరు" అని చెప్పినపుడు ముత్యాల్ని వుండమని చెప్పి పెద్దమ్మగారు లోనికెళ్ళారు. లోన్నుంచి ఒక చీర. రవిక తెచ్చి కట్టుకోమని చెప్పి మధ్యగదివరకూ వచ్చి దిగబెట్టారు.

ఆ జరీచీర పాతదని తెలీదు. ఆ చీరలో ఎన్నో కనబడని చిరుగు లున్నాయని కూడా తెలీదు. కానీ ముత్యాలు ఆ చీరను. ఆ రవికను చూసి మురిసిపోయింది.

ఇలాంటి రహస్యాలన్నీ దాచుకున్న దివాణం గోడలు ఇప్పటికీ ఎండకి ఎండి. వానకి తడిసి. బ్రతకలేక. చావలేక సంప్రదాయపు చూరు పట్టుకుని వ్రేలాడుతున్న గబ్బిలాల్లా బ్రతుకుతున్న రాజుల దిక్కుమాలిన బ్రతుకులకు గుర్తుల్లా వున్నాయి.

●

మ్యాజిక్ బుక్ : అను మహా గారడిజాల రహస్యం. తంత్ర విద్యలు ఆశ్చర్యపడగల ఎన్నో ట్రిక్కులు వివరించబడినది నేర్చుకొనవచ్చును? పోస్టు ఖర్చుతో రూ 5-50. కుట్టుపని స్వబోధిని : రకరకాల దుస్తులు స్వయంగా కత్తిరించి కుట్టు నేర్చుకొనవచ్చును చిత్రపటములతో పోస్టు ఖర్చులతో రూ. 7-50 వర్తక రహస్యములు : స్నో. సిరా దినుసులు. అగరవత్తులు. పళ్ళపొడి. హేరాయిలు. అత్తరుచేయు రహస్యాలు వున్నాయి పోస్టు ఖర్చుతో రూ. 8-00. కొక్కోకము : (బొమ్మలతో) రూ. 5-50.

SRI DEVI BOOK DEPOT (J)
No-12. Saravana Mudali Street
Madras-1.